దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 140 | ది.7-8-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

వీ హబ్ లో భారీ పెట్టుబడులు

- రూ.42 కోట్ల పెట్టుబడులకు వాల్స్ కర్రా హెూల్డింగ్స్ ఒప్పందం
- రాబోయే అయిదేండ్లలో స్టార్టప్ లలో మరో రూ.839 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్,ఆగష్టు 6 (వార్తాప్రభ) : అమెరికాకు చెందిన వాల్స్ కర్రా హెూల్డింగ్స్ తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. రాబోయే అయిదేండ్లలో వీ హబ్ లో రూ.42 కోట్ల (5 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రాబోయే ఐదేళ్లలో వీ హబ్ తో పాటు తెలంగాణలో నెలకొల్పే స్టార్టప్ లలో దాదాపు రూ.839 కోట్ల (వంద మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. వాల్స్ కర్రా కంపెనీకి చెందిన ఫణి కర్రా, గ్రేగ్ వాల్స్, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వీ హబ్ ను ఏర్పాటు చేసింది. తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా వాల్స్ కర్రా ప్రతినిధులను అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే తెలంగాణ సామర్థ్యాన్ని చాటి చెపుతున్నారని, పారిశ్రామిక రంగంలో మహిళల అభివృద్ధి సమాజంలోని అసమానతలను తొలిగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలకు సాధికారత లేకుంటే ఏ సమాజమైనా తన సామర్థ్యాన్ని సాధించలేదని అభిప్రాయ పడ్డారు. వాల్స్ కర్రా హెూల్డింగ్స్ కంపెనీ అమెరికా, సింగపూర్ నుంచి పని చేస్తుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సహకారంతో పెట్టుబడిదారులు గ్రెగ్ వాల్స్, ఫణి కర్రా దీన్ని నిర్వహిస్తున్నారు. రాబోయే శతాబ్దానికి సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలనేది కంపెనీ సంకల్పం. కొత్త ఆవిష్కరణలు, స్థిరత్వంతో పాటు లాభదాయకమైన సంస్థలకు ఈ కంపెనీ మద్దతు ఇస్తుంది. వీటిలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాల విస్తరణతో పాటు స్థిరమైన భవిష్యత్తు నిర్మించేందుకు సహకరిస్తుంది. వీ హబ్ తో ఒప్పందం సందర్భంగా గ్రెగ్ వాల్స్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు పడిందని అన్నారు. పెట్టుబడులతో పాటు పట్టణాలతో పాటు గ్రామీణ తెలంగాణలోనూ ప్రభుత్వంతో కలిసి వివిధ కార్యకలాపాలు చేపట్టి నమ్మకమైన భాగస్వామ్యం పంచుకుంటామని ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెరీర్ ప్రారంభించి అంతర్జాతీయ స్థాయికి చేరగలిగానని, మన దేశం, రాష్ట్రం పట్ల కృతజ్ఞతను చాటుకునే అవకాశం దొరికిందని ఫణి అన్నారు. తమ పెట్టుబడులు, తమ సంస్థ భాగస్వామ్యం తప్పకుండా సానుకూల ప్రభావం చూపుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు రూపొందించడానికి ఈ పెట్టుబడులు ఉపయోగపడుతాయని వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన అన్ని ప్రాజెక్టులు మళ్లీ పట్టాలెక్కాలి

- సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి,ఆగష్టు 6 (వార్తాప్రభ) : 2014 -19 మధ్య కాలంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం అనేక ప్రతిష్టాత్మక మౌళిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రారంభిస్తే....వాటన్నింటినీ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం కక్ష పూరితంగా రద్దు చేసిన, నిలిపివేసి అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మౌళిక సదుపాయాలు-పెట్టుబడుల శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మౌళిక సదుపాయాల ప్రాజెక్టులను నిలిపివేసి సంపద సృష్టి కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని...మళ్లీ ఆ ప్రాజెక్టులు గాడిన పెట్టి...త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు, ఎపి మారిటైం ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, వివిధ ప్రాజెక్టుల్లో స్పెషల్ పర్పస్ వెహికిల్స్, ఎపి ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సిఎం అన్నారు. వివాదాలకు తావు లేకుండా అన్ని పోర్టులు, ఫిషింగ్ హార్బర్ లు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఏపీ మారిటైం మాస్టర్ ప్లాన్ తో పాటు మారిటైం పాలసీ తీసుకువస్తామన్నారు. నాడు సుదీర్ఘ కసరత్తు చేసి తలపెట్టిన ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నాడు ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా దగదర్తి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు జిల్లా నాగార్జున సాగర్ లలో ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్ ల నిర్మాణంతో పాటు శ్రీకాకుళం జిల్లా మూలపేట ఎయిర్ పోర్టు నిర్మాణం చేపట్టాలని అన్నారు. గతంలో ఈ ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేయడంతో పాటు భూసేకరణ కూడా పూర్తి అయ్యిందని...అయితే గత ప్రభుత్వం వీటిని నిలిపివేసిందని సీఎం అన్నారు. మళ్లీ ఈ ఎయిర్ పోర్టుల నిర్మాణం కార్యరూపం దాల్చాలని ఆదేశాంచారు. రాష్ట్రంలో మొత్తం 12 నుంచి 14 చోట్ల ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్ లు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో కూడా ఎయిర్ పోర్టులు/ఎయిర్ స్ట్రిప్ లు నిర్మించే అంశంపై పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కర్నూలు ఎయిర్ పోర్టులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేష్ వంటి సంస్థలను తీసుకురావాలన్నారు. ఎయిర్ పోర్టుల ద్వారా సరుకు రవాణా చేసేలా ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని సీఎం అన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, నేషనల్ హైవేలు అనుసంధానం చేయడం ద్వారా ఉద్యోగ కల్పనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధించవచ్చని సిఎం అన్నారు. ఎపి ఏవియేషన్ కార్పొరేషన్ ను జిఎడి పరిధిలోకి, ఎపి డిజిటల్ కార్పొరేషన్ ను ఐ అండ్ పిఆర్ పరిధిలోకి తీసుకురావాలి అని సిఎం అన్నారు. ఎపి టవర్స్ కార్పొరేషన్ ను ఎపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ లో విలీనం చేయాలన్నారు. ఒక మంచి లక్ష్యంతో నాడు ఎపి ఫైబర్ నెట్ ప్రాజెక్టును తీసుకొస్తే దానిపైనా విషం చిమ్మి బంగారం లాంటి ప్రాజెక్టును నాశనం చేశారని సిఎం అన్నారు. కరెంట్ స్థంభాల ద్వారా ఫైబర్ నెట్ ఏర్పాటు చేసి కేవలం 10 శాతం ఖర్చుతో ప్రాజెక్టును పూర్తి చేశామన్నారు. 24 వేల కిలోమీటర్ల మేర ఫైబర్ నెట్ నిర్మాణం చేసి 9 లక్షల కనెక్షన్ లు ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వ రివర్స్, అసమర్థ పాలన వల్ల 9 లక్షల ఫైబర్ నెట్ కనెక్షన్ లు 5 లక్షలకు పడిపోయాయని...వాటిలో కూడా నాణ్యమైన సేవలు అందించలేదని సిఎం అన్నారు. నాడు నెలకు రూ.149 లకే సెట్ టాప్ బాక్సుల ద్వారా ఇంటర్ నెట్, కేబుల్ టీవీ ప్రసారాలు అందిస్తే....వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును రూ.1258 కోట్ల అప్పుల్లోకి నెట్టేసిందని అన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన కంటెంట్ కార్పొరేషన్, డ్రోన్ కార్పొరేషన్, ఎపి టవర్స్ కార్పొరేషన్, గ్యాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లను కూడా మళ్లీ గాడిలో పెట్టి సేవలు పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాడు జిల్లాల్లో నిర్మాణం తలపెట్టిన ఆర్టిజి సెంటర్లు పూర్తి చేయాలని సూచించారు. సీసీ కెమెరా నెట్ వర్క్ ను వీటికి అనుసంధానం చేయాలని సిఎం అన్నారు.

లేఅవుట్లు,భవన నిర్మాణాలకు అనుమతులు సరళీకృతం చేస్తాం

- అనధికార లేఅవుట్ల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతాం
- రెవెన్యూ శాఖతో టౌన్ ప్లానింగ్ విభాగాన్ అనుసంధానం
- ఆర్ - 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి సొంత ప్రాంతాల్లో ఇళ్లు
- రేపు అమరావతిలో ప్రారంభం కానున్న జంగిల్ క్లియరెన్స్ పనులు
- మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

విజయవాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : రాష్ట్రంలో లేఅవుట్లు,భవన నిర్మాణాలకు అనుమతులను నిబంధనలను సరళీకృతం చేస్తామని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇదే సమయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో పలు బిల్డర్ల అసోసియేషన్ ప్రతినిధులతో విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానికి సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్,అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారధితో పాటు క్రెడాయ్,నరెడ్కో,బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ ల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు..2014 నుంచి 2019 వరకూ బిల్డర్లకు స్వర్ణయుగంగా ఉందని, కానీ గత ప్రభుత్వం తీరుతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేసారు...రాబోయే రోజుల్లో మళ్లీ రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు వచ్చేలా నిర్ణయాలు తీసుకోవాలని అసోసియేషన్ల ప్రతినిధులు కోరారు..నాలా టాక్స్,వేకెంట్ ట్యాక్స్,ఫైర్ అనుమతులు,ఎయిర్ పోర్ట్,టీడీఆర్ బాండ్ల విషయాల్లో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు.ఆన్ లైన్ అనుమతుల జారీలో ఉన్న సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశం మ-ుగిసిన తర్వాత మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా నిబంధనల జారీని సరళీకృతం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు మంత్రి నారాయణ..అనుమతుల విషయంలో ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న నిబంధనలను అధ్యయనం చేసేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అధికారుల బృందాలను పంపిస్తున్నామన్నారు...టౌన్ ప్లానింగ విభాగంపై సీఎం చంద్రబాబు స్పెషల్ డ్రైవ్ చేయాలని తనకు చెప్పారన్నారు...ఇప్పటికే నెల్లూరు కార్పొరేషన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు..ఇకపై ప్రతివారం ఒక మున్సిపాల్టీలో టౌన్ ప్లానింగ్ దరఖాస్తుల పరిష్కారానికి డ్రైవ్ చేస్తామన్నారు..బిల్లర్లకు రెవెన్యూ పరమైన అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నందున టౌన్ ప్లానింగ్ విభాగాన్ని రిజిస్ట్రేషన్ విభాగంతో అనుసంధానం చేస్తామని చెప్పారు..ఇప్పటికే దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించినట్లు మంత్రి తెలిపారు..రెండు శాఖలను ఇంటిగ్రేట్ చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందన్నారు.. .ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిబంధనలు సరళీకృతం చేస్తామని...ఇదే సమయంలో రూల్స్ ను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు...

అనధికార లేఅవుట్లపై స్పెషల్ ఫోకస్.. రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది లేఅవుట్ల ను నిర్మిస్తున్నారని మంత్రి తెలిపారు..ఇలాంటి చోట్ల ప్లాట్లను కొనుగోలు చేయడం,భవన నిర్మాణాలు చేయడం ద్వారా ప్రజలు మోసపోతున్నారని చెప్పారు..అందుకే అనధికార లేఅవుట్ల సర్వే నెంబర్లను పేపర్ లు,టీవీల ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు...ఆయా సర్వే నెంబర్లు రిజిస్ట్రార్ ఆఫీస్ కు ఇవ్వడం ద్వారా ప్లాట్స్ కొనుగోలు చేయాలనుకునే వారికి పూర్తి వివరాలు తెలుస్తాయి.

రాజ్‌భవన్‌లో మొక్కలు నాటిన గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయవాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : రాజ్ భవన్ క్యాంపస్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జాక్‌ఫ్రూట్ మొక్కను నాటారు. రాష్ట్ర ప్రథమ మహిళ సమీరా నజీర్ సంపంగి (మాగ్నోలియా చంపాకా) మొక్కను నాటారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల కులపతిగా ఉన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉప కులపతులకు మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు అమలు చేయడానికి అవసరమైన తగు సూచనలను జారీ చేయాల్సిందిగా ఉన్నత విద్యా శాఖను ఆదేశించారు. విశ్వవిద్యాలయాలలోనూ, ఇతర విద్యాసంస్థలలోనూ డ్రైనేజీ వ్యవస్థలు, మరుగుదొడ్లు, క్యాంపస్ ప్రాంగణాల్లో సమగ్ర పారిశుద్ధ్యం, పరిశుభ్రత కార్యక్రమాన్ని స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద అన్ని భవనాలు మరియు అనుబంధ సౌకర్యాలతో సహా విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లలో అందుబాటులో ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటడం, వాటికి తగిన నీరు పోయడం, ఎరువు, సరైన సంరక్షణ, జియోట్యాగింగ్ సహాయంతో వాటి ఎదుగుదలను పర్యవేక్షించాల్సిందిగా గవర్నర్ ఆదేశించారు. ఈ రోజు రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి డా. ఎం. హరి జవహర్‌లాల్, రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి అమానవీయం, అమానుషం

- దోషిని ఖఠినాతి కఠినంగా శిక్షిస్తాం...
- ఇటువంటి దాడులను సమాజంలో ప్రతిఒక్కరు ఖండించాలి.
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె. పార్థ సారథి.

నూజివీడు,ఆగష్టు 6 (వార్తాప్రభ) : అభంశుభం తెలియని చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడటం అమానవీయం, అమానుషమని సభ్యసమాజం తలదించుకునే సంఘటనకు పాల్పడిన దోషిని ఖఠినాతి కఠినంగా శిక్షిస్తామని చిన్నారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇటువంటి దాడులను ప్రతిఒక్కరు ఖండించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థ సారథి తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ మండలం పల్లెర్ల మూడి గ్రామంలో హత్యాచారానికి గురై విజయవాడ పాత పాతప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, కుటుంబ సభ్యులను మంగళవారం మంత్రి కె. పార్థ సారథి పరామర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మానవత్వాన్ని మరచి తాగుబోతు అత్యంత అమానుషమైన చర్యలకు పాల్పడటం దురదృష్టకర సంఘటన అన్నారు. ఇటువంటి ఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే ఘటనకు పాల్పడిన దోషిని గుర్తించాలని జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,హెూమ్ మంత్రి వంగలపూడి అనిత తక్షణమే స్పందించి దోషులను గుర్తించాలని పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. పోలీస్ అధికారులు రంగంలోకి దిగి సంఘటన జరిగిన తీరును ఆధారంగా అనుమానితున్ని గుర్తించి రెంటచింతల సమీపంలో అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనకు పాల్పడాలన్న ఆలోచన రావడానికే భయపడే విధంగా ఖఠినాతి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి అవసరమైన తక్షణ సహాయం అందించడం జరిగిందని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాలిక ఆరోగ్యం నిలకడగా ఉందని ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలియజేశారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పార్థ సారథి వివరించారు. అనంతరం పాత ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్య పనులను పరిశీలించి రోగులకు, వెంట వచ్చే సహాయకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించి నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించి ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను, అధికారులను మంత్రి పార్థసారథి ఆదేశించారు.ఆసుపత్రి పర్యటనలో మంత్రి వెంట పాతప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. వినయ్, ఆర్ఎంవో డా. శోభ, డా. హిమబిందు, వైద్యులు పాల్గొన్నారు.

పవిత్ర సంగమానికి పూర్వవైభవం

- రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగష్టు 6 (వార్తాప్రభ) : స్థానిక పవిత్ర సంగమాన్ని పునః నిర్మాణం చేసి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. పవిత్ర సంగమం గురించి మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం ఉదయం మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లారు. సాయంత్రం ఎమ్మెల్యే వసంతతో కలిసి మంత్రి ఆనం పవిత్ర సంగమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు పవిత్ర సంగమాన్ని ప్రారంభిస్తే గడిచిన ఐదేళ్ల వైసీపీ దుర్మార్గపు పాలనలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పవిత్ర సంగమాన్ని తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే వసంత కోరిన వెంటనే దేవదాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించినట్లు వివరించారు. అన్ని పరిస్థితులు గమనించిన తరువాత మరిన్ని శాఖలతో చర్చించి ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పవిత్ర సంగమం ఎంతో పవిత్రంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుకున్నారని చెప్పారు. దురదృష్టవశాత్తు వైసీపీ పాలనలో పవిత్ర సంగమం అపవిత్రమైందని, ఈ ప్రాంతాన్ని అంధకార మయం చేశారని విమర్శించారు. నేడు పరిస్థితులు మారాయని, ప్రజా పరిపాలన వచ్చిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సమున్నత నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. గతంలో నిత్య హారతులతో వేలాది మందికి కన్నుల పండువగా ఉన్న పవిత్ర సంగమంలో రాబోయే 15 రోజుల్లోనే నిత్య హారతులు తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం కలిసి వివరిస్తామన్నారు. అలాగే మిగిలిన శాఖల అధికారులు, మంత్రులతో సమావేశం నిర్వహించి పవిత్ర సంగమాన్ని ప్రజలకు అంకితం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఓ శుభ ముహూర్తాన ప్రారంభించి ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆధ్యాత్మిక, వైదిక, హిందూ ధర్మాలను కాపాడుతూ పుణ్య హారతులతో పవిత్ర సంగమానికి మరింత పవిత్రత చేకూర్చాలని దుర్గాదేవిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ అభ్యర్థి చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వార్తాప్రభ - పంచాంగం

7-8-2024 బుధవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : తదియ రా.10.06 వరకు

నక్షత్రం : పూర్వఫల్గుని రా.8.31 వరకు

వర్జ్యం : తె.4.38 లగా..

దుర్ముహూర్తం : ప.11.43 నుండి 12.34 వరకు

రా.11.01-11.52 వరకు

రాహుకాలం : ప.12.09 - 1.44 వరకు

మంచి సమయం : మ. 3.50 నుండి 4.45 వరకు

సూర్యోదయం : 5.46కి

సూర్యాస్తమయం : 6.31కి

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

నేడు ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

విజయవాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. చీరాలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర రాజధాని విజయవాడలో నిర్వహించే చేనేత దినోత్సవ వేడుకలను చేనేత నడకతో ప్రారంభించనున్నామన్నారు.

ఘనంగా ప్రో. జయ శంకర్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి,ఆగష్టు 6 (వార్తాప్రభ) : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లోని ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, ఉద్యమ కారులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణకు స్వియ రాజకీయ అస్థిత్వమే శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నేముకలా నిలిచి, ఎట్టికైనా మట్టికైనా మనోడే ఉండాలని తలచిన మహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి తెలంగాణ అవసరాన్ని ఆవశ్యకతను అనేక వేదికలపై చాటి చెప్పారు అని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అందరు గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. తుది శ్వాస వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి తన జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని రవీందర్ యాదవ్ అన్నారు.

నవోదయ సీటు సాధించిన 9వ తరగతి లుంబిని విద్యార్థి

చేజర్ల,ఆగష్టు 6 (వార్తాప్రభ) : జవహర్ నవోదయ విద్యాలయ సమితి తొమ్మిదవ తరగతి 2024-2025 సంవత్సరానికి గాను ఎంట్రన్స్ పరీక్షల్లో చేజర్ల మండలం లుంబిని విద్యాలయంకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి మన్నేపల్లి వినయ్ సాగర్ నవోదయ సీటు సాధించడం జరిగినదని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి రమేష్ తెలిపారు.లుంబిని విద్యాలయం ప్రారంభం అయినప్పటి నుండి అనేక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లలో తమ విద్యార్థులు ఉన్నతమైన ర్యాంకులు సాధిస్తూ పాఠశాల ఘనతను ప్రశంసింప చేస్తున్నారని విద్యార్థులను పొగిడారు.ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఉపాధ్యాయులు మెరుగైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థుల పట్ల స్నేహ పూర్వకంగా ఉంటూ విద్యార్థులు ఉన్నత ర్యాంకులు సాధించే విధంగా విద్యను బోధిస్తూ అనేక కాంపిటేటివ్ పరీక్షలలో సీట్లు సాధించేలా బోధిస్తున్న వారికి అభినందనలు తెలిపారు.లుంబిని కరస్పాండెంట్ కి ఫోన్లు ద్వారా మండల ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయులను పలువురు ప్రశంసిస్తున్నారు.

అమ్మకు "ఆడపిల్ల"ల అపురూప కానుక!!

- పుట్టిన రోజున (ప్రియ - త్రీ) సేవా కార్యక్రమాలు

పెద్దపల్లి/ గోదావరిఖని,ఆగష్టు 6 (వార్తాప్రభ) : అమ్మకు "ఆడపిల్ల"లు అపురూప కానుక ఇద్దామని నిశ్చయించుకుని పుట్టిన రోజున (ప్రియ ం త్రీ) సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆడపిల్ల ఫౌండేషన్, జ్యోతి గాంధీ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో నిరుపేద కుటుంబాల పిల్లలకు పాకెట్ మనీ అందించి, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం బియ్యం అందించారు. విటల్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... సమాజంలో ఆపన్న హస్తం కోసం ఎదురుచూసే వారి కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసి సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో దయానంద్ గాంధీ , ఆడపిల్లలు సుప్రియ, మధుప్రియ, శృతి ప్రియ, వారి మాతృమూర్తి సుజాత, సమ్మయ్య, సరిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కవులూరులో కొనసాగుతున్న పారిశుధ్య పనులు

- డ్రైనేజీలలో దోమల నివారణ మందు పిచికారి, ఫాగింగ్

జి.కొండూరు,ఆగష్టు 6 (వార్తాప్రభ) : మండలంలోని కవులూరు గ్రామంలో పారిశుధ్య పనులు కొనసాగు తున్నాయి. గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మఆధ్వర్యంలో,గ్రామ పంచాయితీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు పర్యవేక్షణలో మంగళవారం గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు గ్రామంలోని ప్రధాన, అంతర్గత రహదారులకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలలో దోమల నివారణ మందు పిచికారి చేశారు.వీధు లలో ఫాగింగ్ చేశారు.వర్షాకాలం కావడం తో సీజనల్ వ్యాధులు ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ జరుగుతుంది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రామచంద్రరావు తెలిపారు.

నందిగామలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

పెడన,ఆగష్టు 6 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా పెడన మండలం నందిగామ గ్రామంలో మంగళవారం నాడు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈనెల 1వ తేదీన ప్రారంభమైన ఈ వారోత్సవాలు ఏడవ తేదీతో ముగియనున్నాయి. సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసిడిఎస్) ఆధ్వర్యంలో ఈ వారోత్సవాలను నిర్వహించారు. వచ్చే ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు గర్భవతులకు వివరించి చెప్పారు. ముర్రు పాలవల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వెంకట్రావమ్మ కోటేశ్వరమ్మ విజయలక్ష్మి ఎమ్ ఎల్ హెచ్ పి దివ్య ఎమ్ ఎస్ కె శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో క్షేత్రపాలకునికి పూజలు

విస్సన్నపేట,ఆగష్టు 6 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో క్షేత్రపాలకుడైన బజరంగబలి వీరాంజనేయ స్వామి కి ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆధ్వర్యంలో తమలపాకుల పూజ హనుమాన్ చాలీసా (108 సార్లు) కార్యక్రమం నిర్వహించారు. శ్రీ క్రోధినామ సంవత్సర శుక్ల విదియ మంగళవారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించినట్లు మీడియా సమావేశం అని చెప్పారు. పూజా కార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాదాలు అందించామన్నారు.

పదిహేను మంది ఎస్.ఆర్.జి.ఈ.సి. అధ్యాపకులకు పి.హెచ్.డి. పట్టాలు

గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకులు రాష్ట్ర మరియు రాష్ట్రేతర విశ్వవిద్యాలయాల నుండి వివిధ సామాజిక స్పృహ కలిగిన అంశాలపై పరిశోధనలు చేసి సత్ఫలితాలు పొందినందుకు పి.హెచ్.డి. పట్టాలు పొందారు. శ్రీమతి గరిమెళ్ళ భారతి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం) (జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ నుండి) ఎస్.ఆర్.జి.ఈ.సి. ప్రొఫెసర్ డా.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ గైడ్ గా , జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏం.హెచ్.కృష్ణ ప్రసాద్ కో గైడ్ గా, శ) గుండిగ రాజా కుమార్(ఆంగ్ల విభాగం) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఆ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మరియు ప్రొఫెసర్ డా. బి. కరుణ సూపర్వైజర్ గా, వి.ఫణి కుమార్ (సివిల్ విభాగం) శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటి, తిరుపతి నుండి సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.సి.హెచ్ సుధారాణి గైడు గా, షేక్ అబ్దుల్ మతిన్(రసాయన శాస్త్రం) కృష్ణా విశ్వవిద్యాలయం నుండి పి.బి.సిద్ధార్థ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.డేవిడ్ రాజు గైడ్ గా మరియు కృష్ణా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.డి.రామశేఖర్ రెడ్డి కో గైడ్ గా, బి. శ్రీనువాసు కుమార్(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం) అన్నామలై విశ్వవిద్యాలయం నుండి ఆ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. ఎస్.జి.శాంతి సూపర్వైజర్ గా మరియు ఎస్.ఆర్.జి.ఈ.సి. నుండి ఏ. ఐ & డి.ఎస్. విభాగాధిపతి డా.ఎస్.నారాయణ కో గైడు గా , పి అశోక్ రెడ్డి (ఏ.ఐ & డి.ఎస్. విభాగం) అన్నామలై యూనివర్సిటీ నుండి డా. ఆర్ సత్యా సూపర్ వైజర్ మరియు ఎస్.ఆర్.జి.ఈ.సి. ఏ. ఐ & డి.ఎస్. విభాగాధిపతి డా.ఎస్.నారాయణ కో సూపర్ వైజర్ గా, తెనాలి నాగమణి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు నుండి ఆర్.వి.ఆర్.& జె.సి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ , ప్రొఫెసర్ అండ్, ఏ.ఐ.ఏం.ఎల్.విభాగాధిపతి డా.డి.రామ మోహన్ బాబు సూపర్వైజర్ గా , పి.తేజోమూర్తి (మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం) జవహర్ లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా.కె.దిలీప్ కుమార్ సూపర్వైజర్ గా మరియు జె.ఎన్.టి.యు. ప్రొఫెసర్ డా.బి. బాలకృష్ణ కో సూపర్వైజర్ గా, శ్రీమతి ఎస్.భవాని(ఈ.సి.ఈ. విభాగం) పాండిచ్చేరి కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి ఆ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.టి.షణ్ముగానందం సూపర్వైజర్ గా, కె.పృథ్వీరాజ్(ఎం.బి.ఏ. విభాగం) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఆ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.ఫాజల్ నూర్ బాష గైడ్ గా మరియు ఎస్.ఆర్.ఏం.యూనివర్సిటి (ఏ.పి) అసోసియేట్ ప్రొఫెస్సర్ డా.ఏం.దుర్గా ప్రకాష్ కో గైడు గా , ఏ.అపర్ణ (సి.ఎస్.ఈ. విభాగం) అన్నామలై యూనివర్సిటీ, చిదంబరం నుండి సి.ఎస్.ఈ విభాగం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా.ఆర్. భవాని మరియు ఎస్.ఆర్.జి.ఈ.సి. ఇన్పర్ మేషన్ టెక్నాలజీ ప్రొఫెసర్ డా.సిహెచ్.కవితా కొ గైడ్ గా పరిశోధనలు చేసి పి.హెచ్.డి. పట్టాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. గత ఆరు నెలల వ్యవధిలో కళాశాల అధ్యాపకులు పదిహేను మంది వివిధ విభాగాల్లో పి.హెచ్.డి.పట్టాలు పొందటం గమనార్హం. వీరు తమ పరిశోధనా కాలంలో వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పించి ప్రచురణ గావించారు. ఉద్యోగంలో తమ విధులు నిర్వహిస్తూనే, శ్రమించి పట్టుదలతో డాక్టరేట్ డిగ్రీలు పొందిన అధ్యాపకులను కళాశాల యాజమాన్య సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, డైరెక్టర్స్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్, డాక్టర్ ఎం.కామరాజు, డాక్టర్ పార్థసారథి రామానుజం, బి.ఎస్. అండ్ హెచ్. విభాగాధిపతి డాక్టర్ ఎస్.సురేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఏ.హెచ్.ఎల్.స్వరూప్ , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.సి.హెచ్. కిషోర్ కుమార్, ఈ.సి.ఈ. విభాగాధిపతి డాక్టర్ బి.రాజ శేఖర్,సి.ఎస్.ఈ విభాగాధిపతి డా.ఎం.బాబు రావు, ఐ.టి. విభాగాధిపతి డాక్టర్ డి.ఎన్.వి.ఎస్.ఎల్.ఎస్. ఇందిర, ఏ.ఐ & డి.ఎస్.విభాగాధిపతి డా.ఎస్.నారాయణ , ఎం.బి.ఏ. విభాగాధిపతి డాక్టర్ జి.కమల్, వివిధ విభాగాధిపతులు, మెంటర్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలవరంలో కాలంకారి కళాకారుల శిక్షణ కార్యక్రమం

పెడన,ఆగష్టు 6 (వార్తాప్రభ) : గూడూరు మండలం పోలవరం గ్రామములో స్నేహిత కలంకారి దగ్గర వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో ఆర్టిసన్స్ కు శిక్షణ ఇచ్చారు. ఫెయిర్ ట్రేడ్ ఫోరమ్ ఇండియా వారి సౌజన్యం తో ఆర్టిసన్స్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఎఫ్ టీ ఎఫ్ ఐ నుండి పూర్ణిమ మాట్లాడుతూ మహిళా సాధికారత స్త్రీ శక్తి డిజిటల్ మార్కెటింగ్ ఫైనాన్స్ లెటరస్య్ మహిళల యొక్క వృత్తి పరమైన జీవన విధానాలపై ఎదుగుదల గురించి వివరించారు. వాసవ్య మహిళా మండలి హెచ్ సి ఎల్ ఫౌండేషన్ అమ్మ ప్రాజెక్ట్ సహకారం తో కాలంకారి క్లస్టర్ అభివృద్ధి గురించి కొత్త రకాల డిజైన్ గురించి వివరించారు. మహిళా సాధికారత స్త్రీ శక్తి డిజిటల్ మార్కెటింగ్ ఫైనాన్స్ లెటరస్య్ మహిళల యొక్క వృత్తి పరమైన జీవన విధానాలపై ఎదుగుదల గురించి వివరించారు. వాసవ్య మహిళా మండలి హెచ్ సి ఎల్ ఫౌండేషన్ అమ్మ ప్రాజెక్ట్ సహకారం తో కాలంకారి క్లస్టర్ అభివృద్ధి గురించి కొత్త రకాల డిజైన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ టీ ఎఫ్ ఐ నుండి సౌత్ కోఆర్డినేటర్ ట్రయినింగ్ కోఆర్డినేటర్ పూర్ణిమ వాసవ్య మహిళా మండలి నుండి అమ్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు గూడూరు మాజీ సర్పంచి అన్నం హరిరామకృష్ణ పోలవరం మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాసరావు పోలవరం మల్లవోలు నుండి కలంకారి ఆర్టిసన్స్ పాల్గొనడం జరిగింది.

ప్రజారోగ్యం కోసం స్వచ్ఛదనం.. పచ్చదనం!!

- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తత అవసరం
- ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- కొమ్ము వేణు, 33వ డివిజన్ కార్పొరేటర్

పెద్దపల్లి/ గోదావరిఖని,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ప్రజారోగ్యం కోసం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని హర్షం వ్యక్తం చేశారు రామగుండం నగర పాలక సంస్థ 33వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్పొరేటర్. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమాన్ని ఉద్దేశించి పలు సూచనలను ప్రజలకు తెలియజేశారు కార్పొరేటర్. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తత అవసరం అని తెలిపారు. కూలర్లలో, డ్రమ్ములలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఈగలు, దోమలు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలకుండా ఇంటితో పాటు పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటరుతో పాటుగా, డివిజన్ సూపర్వైజర్, వార్డ్ ఆఫీసర్ రిసోర్స్ పర్సన్, అంగన్వాడీ టీచర్లు, పారిశుద్ధ కార్మికులు, అధిక సంఖ్యలో మహిళలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

గొల్లపల్లి-2 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

చేజర్ల,ఆగష్టు 6 (వార్తాప్రభ) : మండలంలోని చేజర్ల ద్వితీయ సెక్టార్ పరిధిలోని గొల్లపల్లి-2 అంగన్వాడి కేంద్రం పరిధిలో మంగళవారం తల్లిపాలు వారోత్స వాలు కార్యక్రమాన్ని ఆత్మ కూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సునీలత ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ మాట్లాడుతూ తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు గర్భవతులకు వివరించారు.బిడ్డ పుట్టిన ఒక గంట లోపల బిడ్డకు ముర్రుపాలు అందించడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. అలాగే బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లి రొమ్ము క్యాన్సర్ నుంచి బయటపడే అవకాశం ఉందని తెలిపారు.బాలింత సమయంలో తల్లులకు మంచి పౌష్టికాహారం ఇవ్వడం ద్వారా బాలింతలకు పాలు సమృద్ధిగా ఉత్పత్తి అవుతాయని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోలిపోగు పద్మ భూలోకం విజయకుమారి సునీత షాహినాబాను మహిళా పోలీసు ఆయేషా బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

శాసనసభ్యులు అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి,ఆగష్టు 6 (వార్తాప్రభ) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహిం చిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మంలో శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,డీసీ రజినీకాంత్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్క లు పంపిణీ చేసి, మొక్కలు నాటిన గచ్చి బౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్ని అన్నారు.మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయని అందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణాల్లో పరిశుభ్రతను పచ్చదనంని పెంచేలా స్వచ్ఛ - పచ్చదనం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం స్వీకారం చుట్టిందని అన్నారు.మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందవచ్చు. స్వచ్ఛదానం - పచ్చదనం కార్యక్రమాన్ని అందరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని వారు అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కేవలం ఐదు రోజులు కార్యక్రమం కాదని ఇది నిరంతరంగా ప్రజలు కొనసాగించాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా పచ్చగా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్,డిఈ విసాలాక్షి,ఏఈ జగదీష్,యుబడీ మేనేజర్ విక్రమ్ చంద్ర,స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్,జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగ మల్లిఈశ్వరి ఎలక్ట్రికల్ ఏఈ నిఖిత కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు,గోపనపల్లి గ్రామం వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న బాల్య స్నేహితులు

- అనారోగ్యంతో మృతిచెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

అడ్డగూడూర్,ఆగష్టు 6 (వార్తాప్రభ) : అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన రాజోజు నరేంద్ర చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి (2009-10) బ్యాచ్ విద్యార్థులు నరేంద్ర చారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.27 వేల ఆర్థిక సాయాన్ని మృతుడి తల్లికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. అడ్డగూడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన నరేంద్ర చారి అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తోట నగేష్, పయ్యావుల రమేష్, మారిశెట్టి మల్లేష్, లక్ష్మణాచారి, బాలెంల నరేందర్, శంకర్, గూడెపు నరేష్, మంద నవీన్, బడేటి సతీష్, పూజారి యాదగిరి, కంచి మచ్చగిరి, పనుమటి ప్రశాంత్, నాగార్జున తదితరులున్నారు.

కొత్తగా బాధ్యతలు చేపట్టిన జి.కొండూరు మండలం తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన జి.కొండూరు మండల రేషన్ షాప్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు.

-జి.కొండూరు,ఆగష్టు 6 (వార్తాప్రభ) :

రాష్ట్రంలో వినూత్న వరవిడి కి శ్రీకారం చుట్టిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

- ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా రాష్ట్ర చరిత్రలో అరుదైన ఘనత
- తెదేపా 48 వ,డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ

విజయవాడ పశ్చిమ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించడానికి నూతన వరవిడి కి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి శ్రీకారం చుట్టారని విజయవాడ పశ్చిమ 48 వ,డివిజన్ తెదేపా అధ్యక్షులు పేరాబత్తుల రమణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ నిరుద్యోగులకు ఈ జాబ్ మేళా కాళ్లదగ్గరకు వచ్చిన అవకాశమే... పశ్చిమ నియోజకవర్గం నిరుద్యోగులు ఈ శుభవార్త సద్వినియోగం చేసుకోవాలని రమణ కోరారు. మన ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి ఆఫీసులో ఈ నెల 10తారీకున పదో తరగతుల నుంచి పీజీ వరకు నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 48వ డివిజన్ పరిధిలోని నిరుద్యోగును తమ టాలెంట్ ని, అదృష్టాన్ని పరీక్షించుకోవాలని రమణ పిలుపునిచ్చారు.

టీ బడ్డీ లో మృతదేహం!!

- దివ్యాంగుడు ఆత్మహత్య!!!

మచిలీపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : టీ బడ్డీ కొట్టు లో మృతదేహం కలకలం సృష్టించింది. మచిలీపట్నం లో మంగళ వారం స్థానిక 10 వ డివిజన్ ఆర్సీఎం ఉన్నత పాఠశాల పక్కన గత మూడు రోజుల నుంచి దుర్వాసన రావడంతో స్థానిక పదవ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ భాషి మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మున్సిపల్ సిబ్బంది బడ్డీ కొట్టు పరిసర ప్రాంతాల చుట్టూ పరిశీలించారు. జంతువులు ఏమైనా మృతి చెందాయేమోనని అనుమానంతో చుట్టుపక్కల గాలింపు చర్యలు చేపట్టారు. టీ బడ్డీ కొట్టు కు తాళం వేయకుండా ఉండటం, బడ్డీ కొట్టు లో నుండి తీవ్ర దుర్వాసన రావడం గ్రహించిన స్థానిక జనసేన పార్టీ నాయకుడు బాషి సూచన మేరకు స్థానికులు ,మున్సిపల్ సిబ్బంది, పోలీసుల ఆధ్వర్యంలో టీ బట్టి కొట్టు తలుపులు తెరిచి చూడగా నల్లటి రంగులోకి మారిన మృతదేహం కనిపించింది. పోలీసులు బడ్డీ కొట్టులో ఉన్న వ్యక్తి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని బత్తిన శ్రీనివాసరావుగా గుర్తించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బలరాంపేట కు చెందిన బత్తిన శ్రీనివాసరావు (42)దివ్యాంగుడు. బందరు సుకర్లబాదు టీ బడ్డి కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడు దివ్యాంగుడు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడు కావడంతో ఒకటో తేదీ న పెన్షన్ తీసుకొని పూటుగా మద్యం సేవించి మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిలకలపూడి సబ్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం అనుమానార్థస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడూరులోని కోపరేటివ్ బ్యాంక్ శాఖను సందర్శించిన రాయపూడి

కోడూరు,ఆగష్టు 6 (వార్తాప్రభ) : అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం కోడూరు కోపరేటివ్ బ్యాంక్ శాఖ ను కోడూరు మండలం సొసైటీల లీగల్ అడ్వైజర్ రాయపూడి వేణుగోపాలరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పరిధిలో ఉన్న సొసైటీల గురించి పూర్తి సమాచారం సొసైటీల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు శాఖ బ్రాంచ్ మేనేజర్ కొండవీటి సుధీర్, పలువురు సొసైటీల కార్యదర్శులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

- ప్రభుత్వాన్ని కోరిన భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్,ఆగష్టు 6 (వార్తాప్రభ) : శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా "భేరి" మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప మహనీయులని, ఆయనను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు."ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమాన్నారు. తెలంగాణలో విద్యార్థులు చదువుకున్నా సరైన ఉద్యోగాలు లభించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు బీసీ కులగణన చేపడతామని, 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానం చేసిందన్నారు. కానీ ఇప్పటివరకు ఆ వాగ్దానాలు అమలు చేయబడలేదనీ, కచ్చితంగా కులగణన చేపట్టి, దామాష పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలకు రాజకీయ వాటా ఇవ్వాలనీ,. లేకపోతే తెలంగాణలో మరో బీసీ ఉద్యమం రావడం తప్పదన్నారు. సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంటుంది. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో కె. నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, అంబేద్కర్ సంఘం గోపి నగర్ అధ్యక్షులు నరసింహ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించారు.

అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇన్వర్టర్ ని బహూకరించిన మనోజ్ అమరనేని

వీరులపడు,ఆగష్టు 6 (వార్తాప్రభ) : వీరులపాడు మండలం, అల్లూరు గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలకు ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ అమరనేని ఇన్వర్టర్, బ్యాటరీని బహుకరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు చాలా అవసరమని అటువంటి వాటిలో విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ చిరుగానుక అయినటువంటి ఇన్వర్టర్ ప్రజా శ్రేయస్సు కోసం వాడాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా మనోజ్ అమరనేనికి ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్,ఆగష్టు 6 (వార్తాప్రభ) : సూరారం శివాలయ నగర్ లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కాలనీ సంక్షేమ సంఘ ము నాయకులు డివిజన్ సీనియర్ నాయకులతో కలిసి స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ఇంటి ఇంటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకొని వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ, మున్సిపల్ డాక్టర్ భార్గవ్, ,శానిటేషన్ జవాన్ శ్యామ్ ,ఎలక్ట్రికల్ , యు బి డి ,ఏంటా మాలజీ సిబ్బంది, డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి మంగ, సత్యవాణి, డివిజన్ యూత్ అధ్యక్షులు జహంగీర్ విజయ్, ప్రభాకర్, శివాగౌడ్, సీనియర్ నాయకులు,కాలనీ నాయకులు,బస్తీ నాయకులు,మహిళా నాయకురాలు, పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలు

జగద్గిరిగుట్ట,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల్ జగద్గిరిగుట్ట విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా 126 డివిజన్ కార్పొరేటర్ జగన్, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు బాల బ్రహ్మచారి, బిజెపి నాయకులు శేఖర్ యాదవ్, సురేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి రాజు చారి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీనివాస్ చారి మనోహర్ చారి శ్రీశైలం చారి బిక్షపతి చారి వీరాచారి తిరుపతి చారి రాజు చారి దశరథ్ చారి రామ్మూర్తి ప్రభు చారి రాజు చారి సురేష్ చారి రమేష్ చారి విశ్వకర్మ సభ్యులు పాల్గొన్నారు.

హెల్మెట్ అవశ్యకత రహదారి భద్రత అవగాహనా సదస్సు

కాకినాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : హైకోర్టు ఆదేశాలుతో ఉప రవాణా శాఖ కమిషనర్ ఎ.మోహన్ ఆదేశాల మేరకు జె ఎన్ టి యూ కాకినాడ కళాశాల ఆవరణలో విద్యార్థులకు ప్రాంతీయ రవాణా అధికారి బి వి.మురళీ కృష్ణ హెల్మెట్ ఆవశ్యకత, రహదారి భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్.కె.శిరిన్ ,5వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ హెల్మెట్ యొక్క ఉపయోగాలు వివరించారు. ట్రాఫిక్ సి ఐ ఎన్. రమేష్ రహదారి భద్రతా ప్రమాణాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ డి.శ్రీకాంత్ బాబు,ఎం.కళాజ్యోతి డ్రైవింగ్ లైసెన్స్ ఎలా తీసుకోవాలో విద్యార్థులకు తెలిపారు.కోర్టు సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు వేలు పైగా జనసేన సభ్యత్వాలు చేసిన దాసరి సత్యనారాయణ

పెడన,ఆగష్టు 6 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గానికి చెందిన దాసరి సత్యనారాయణ రెండు వేలకు పైగా జనసేన సభ్యత్వాలు చేర్పించారు. జనసేన పార్టీకి సెంట్రల్ కమిటీ కో కన్వీనర్ గా ఆయన వివరిస్తున్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల క్షేమం కోసం దేశంలో ఏ పార్టీ చేపట్టనటువంటి క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞం నాలుగో విడతలో భాగంగా ఈ సభ్యత్వాలు చేర్పించారు. దాసరి సత్యనారాయణ 2000 పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేసినందుకు పెడన నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

అక్టోబరు 3 నుంచి 15 తేదీ వరకు శ్రీదేవి అమ్మవారి 45వ వార్షికోత్సవాలు

అమలాపురం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : శ్రీదేవి మార్కెట్లో వెలసిన శ్రీదేవి అమ్మవారి 45వ వార్షిక మహోత్సవాలను అక్టోబరు 3 నుంచి 15 వరకు 13 రోజులు పాటు అతి వైభవంగా నిర్వహించనున్నామని శ్రీదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంగాబత్తుల రాంబాబు తెలిపారు. ఈరోజున శ్రీశ్రీదేవి అమ్మ కళ్యాణ మండపంలో జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో ఈమేరకు ఆయన ప్రకటించారు. 13 రోజులు పాటు ప్రతిరోజూ అవతారం అలంకరణలు, చండీయాగం,ప్రతిరోజూ అన్నదానాలు,రాత్రి వేళల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు,అద్భుతమైన విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 16 (బుధవారం) నాడు విశేషమైన రీతిలో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఊరేగింపులో రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి ప్రముఖ కళా బృందాలు పాల్గొంటారని,విభిన్న రీతిలో బాణాసంచా ప్రదర్శన వుంటుందని తెలిపారు. ఈమేరకు శ్రీదేవి ఉత్సవ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారని, భక్తులంతా గమనించి, కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు సమంజసం కాదు

- తెలంగాణ సీఎంకు ఆప్స్ వ్యవస్థాపకులు కొల్లూరు చిన్నా విజ్ఞప్తి

మచిలీపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు సమంజసం కాదని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పుపై ప్రస్తావించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పును విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డా. కొల్లూరి చిన్న విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్న మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసిన ఎన్ టి రామారావు భారతదేశంలోని భాషా ప్రాతిపదిక మీద స్థాపించిన తెలుగు విశ్వవిద్యాలయం1985 డిసెంబర్ 2న ప్రత్యేక శాసనసభ చట్టం సంఖ్య 27 ద్వారా హైదరాబాద్ నందు ఏర్పాటు చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం మ-ఖ్యమంత్రి ఎన్టీ ఆర్ మానస పుత్రిక అని డా. కొల్లూరి చిన్న అన్నారు. 1998 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు పెట్టడం జరిగిందని పొట్టి శ్రీరాములు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తి అనే భావనతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యక్తి పేరు పెట్టాలని ఆలోచన సరికాదని డా. కొల్లూరి చిన్న అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం తోటే భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని డా. కొల్లూరి చిన్న ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతో ఏర్పడ్డ భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో పొట్టి శ్రీరాములకు తగు గౌరవం ఇచ్చే విధంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రులకు తగు సూచనలు చేయాలని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి డా. కొల్లూరి చిన్న విజ్ఞప్తి చేశారు.

ఘనంగా డాక్టర్ చినమిల్లి జన్మదిన వేడుకలు

నరసాపురం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : వైద్య, విద్యా ప్రదాత డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు ఆదర్శనీయుడని ప్రముఖ వ్యాపారవేత్త బళ్ల మురళీ కృష్ణ అన్నారు. మంగళవారం నర్సాపురం వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు (సిఎస్ఎన్) జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శ్రేయోభి లాషులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చినమిల్లి సత్యనారాయణరావుకు పూలతో అలంకరించిన కిరీటాన్ని బళ్ల కృష్ణ, ఆదరణ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్ లు ధరింపజేసి గజమాలతో సత్కరించి డాక్టర్ చినమిల్లి సమాజానికి చేసిన సేవలను ప్రశంసించారు. డాక్టర్ సిఎస్ఎన్ అన్నివర్గాల ఆదరాభిమానాలు కలిగిన వారని అన్నారు. పేదల వైద్యుడిగా, విద్యా ప్రదాతగా, గొప్ప సామాజిక సేవా వేత్తగా డాక్టర్ సత్యనారాయణరావు మంచి పేరు పేరు ప్రఖ్యాతులను సొంతం చేసుకున్నారని అన్నారు. భగవంతుని ఆశీస్సులు సత్యనారాయణరావు కు ఎల్లపుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. నరసాపురం కల్యాణి మానసిక వికలాంగుల కేంద్రంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుంకర రమేష్, అల్లూరి నళిని, పులపర్తి ప్రతాప్, గంటా భాస్కర్, ఐ రాజశేఖర్, రంగినీడి సుబ్బారావు తదితరులు బర్త్ డే కేకును డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు చేతుల మీదుగా కట్ చేయించి విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. స్థానిక తెలగా కళ్యాణ మండపంలో రాయల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం బాబ్జీ, పోలిశెట్టి గణేశ్వరరావు, కోశాధికారి అందే వేంకటకృష్ణలు డాక్టర్ చినమిల్లి సేవలను కొనియాడి ఘన సన్మానం చేశారు. వైఎన్ కళాశాలలో ఎన్ఎస్.ఎస్, ఎన్.సి.సి, లయన్స్ క్లబ్ సంస్థల ఆధ్వర్యంలో పాలకొల్లు వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో బర్త్ డే వేడుకలు నిర్వహించి విద్యార్థులు రక్తదానం చేశారు. తదితర సంస్థల అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. లయన్స్ పూర్వ గవర్నర్ మేకా శ్రీరామ్ సురేష్, జీబి మెంబర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ కనకరావు, డీన్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరత్నం, యాకోబు, శ్యామ్ బాబు, సోమేశ్వరి, విశ్రాంత ప్రిన్సిపాల్స్ కర్ణ వెంకటేశ్వర్లు, కొప్పర్తి అమ్మాణి, అందే రంగారావు, అరేటి మృత్యుంజయ, ఆరోగ్య వర్షిణి నాగిడి రాంబాబు తదితరులు డాక్టర్ సత్యనారాయణరావు కి పుష్ప గుచ్చంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రెండో ఏడాది కూడ బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్‌గా అమృతాంజన్

విజయవాడ, ఆగష్టు 6 (వార్తాప్రభ) : భారత హెల్త్‌కేర్ పరిశ్రమలో 131 ఏళ్ల చరిత్ర గల లక్ష్య-ఆధారిత, వినూత్న సంస్థ అమృతాంజన్ హెల్త్‌కేర్‌కి ఈటినౌ బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్స్ 7వ విడత కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన ఉత్తమ హెల్త్‌కేర్ బ్రాండ్ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా 1,000 పైచిలుకు ఇతర హెల్త్‌కేర్ బ్రాండ్లను కఠినతరమైన ప్రమాణాలతో మదింపు చేసి, ఎంపిక చేసిన ప్రక్రియలో సంస్థకు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా అమృతాంజన్ హెల్త్‌కేర్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. శంభు ప్రసాద్ మాట్లాడుతూ ఈటి బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్స్ పురస్కారాన్ని దక్కించుకోవడం మాకు గర్వకారణం. వినియోగదారుల జీవితాలను మెరుగుపర్చే ఉత్తమ హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌ను అందించడంలో అత్యుత్తమంగా నిల్చేందుకు మేము చేసే నిరంతర కృషి, మా నిబద్ధతకు ఈ పురస్కారమే నిదర్శనం. అంకితభావంతో పని చేసే మా టీమ్‌కు, మా వెన్నంటే ఉండే కస్టమర్లకు, మా విజయంలో కీలక పాత్ర పోషిస్తూ మద్దతుగా నిలుస్తున్న భాగస్వాములకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇకపై కూడా ఇంటింటా ఒక విశ్వసనీయమైన బ్రాండుగా పేరు నిలబెట్టుకునేలా హెల్త్‌కేర్‌లో అత్యుత్తమ ప్రమాణాలను పాటించడాన్ని, నవకల్పనలను ఆవిష్కరించడాన్ని కొనసాగిస్తాం" అని అన్నారు , అందుబాటులోను ఉంటుంది. మా యూజర్లకు కేవలం ఉపశమనం కలిగించడమే గాకుండా వారి పూర్తి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చే ఉత్పత్తులను రూపొందించేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం. వినియోగదారులతో బంధాన్ని మరింత పెంపొందింపచేసుకుంటూ వ్యక్తిగతీకరించిన హెల్త్‌కేర్ సొల్యూషన్స్ అందించడంపై మరింతగా దృష్టి పెడుతున్నాం" అని అమృతాంజన్ హెల్త్‌కేర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ మణి భగవతీశ్వరన్ తెలిపారు.

నూతన ఎమ్మార్వో ను సన్మానించిన నాయి బ్రాహ్మణులు..

కూకట్‌పల్లి, ఆగష్టు 6 (వార్తాప్రభ) : కల్వేర్ మండల నూతన ఎమ్మార్వో గా శివ శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం నాడు, నాయి బ్రాహ్మణులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మాసంపల్లి కాంగ్రెస్ యూత్ లీడర్ పన్నాడి రమేష్, అన్నాడు నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ లీడర్ సున్నం నాగన్న, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాంగ్రెస్ కరీం రాజు, కాశీరాం, నారాయణరెడ్డి, బైండ్ల పోచయ్య ఇతరులు ఎమ్మార్వోకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

"స్వచ్ఛదనం-పచ్చదనం"కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

హైదరాబాద్/ఎల్బీనగర్,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ఆమనగల్ మండలం చింతలపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాధురి, ఎమ్మార్వో లలిత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య రక్షణ తల్లుల బాధ్యత

- నందమూరు లో సిడిపిఓ సముద్రవేణి

పెడన,ఆగష్టు 6 (వార్తాప్రభ) : పిల్లల ఆరోగ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత తల్లుల మీద ఉందని సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ప్రాజెక్టు సిడిపిఓ సముద్రవేణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు పెడన మండలం నందమూరు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప మిగిలినవేవి పిల్లలకు ఇవ్వకూడదు అని అన్నారు. ముర్రు పాలవల్ల పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి గణనీయంగా పెరుగుతుందన్నారు. విషయాన్ని గర్భవతులు తప్పనిసరిగా గుర్తుంచుకోవాలన్నారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీవాణి కుమారి ఎంపీటీసీ బొల్లా కుమార్ ఏఎన్ఎం ఉమా అంగన్వాడీ కార్యకర్తలు ఎం నాగమణి పి నాగమణి కృష్ణకుమారి శేషారత్నం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గుడివాడ మండల పరిధిలో తల్లీ పాల వారోత్సవాలు

గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : మంగళవారం రూరల్ (మండల) పరిధిలో శ్రీకాళహస్తి కాలనీ.. శ్రీదేవి నగర్ అంగన్‌వాడీ సెంటర్ లనందు తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఏ. విజయ ఫ్లోరెన్స్ (సి.డి.పి.ఓ) మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. బిడ్డకు పాలివ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను విశదీకరించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం & ఎం.ఎస్.కె మరియు సూపర్‌వైజరు ఆరిఫా మేడం తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉత్తమ సేవలు అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ కు 11 అవార్డులు

గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా జిల్లాలో 2023-24 సం॥లలో ఉత్తమ సేవలు అందించిన గుడివాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విస్సంశెట్టి కృష్ణకిషోర్‌కు, సెక్రటరీ ఉప్పలపాటి సతీష్, ట్రెజరర్ గుడివాడ వేణు గోపాలస్వామి, డ్రిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ యలవర్తి కృష్ణారావు లకు ప్రథమ బహుమతులు రావడం అభినందనీయమని లయన్స్ సభ్యులు నిమ్మగడ్డ శివశంకర్, నవత పి. సతీష్, టి. తిరుపతిరెడ్డి, పి. సుబ్రహ్మణ్యం (చంటి) లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జగన్నాధపురం లోని త్రివేణి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం విజయ వాడ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లోని మహదేవ్ కన్వెన్షన్ లో లయన్స్ క్లబ్ జె.యన్ శంకరగుప్త, పియంజె, ప్రస్తుత గవర్నరు గద్దే శేషగిరి రావుల చేతుల మీదుగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు పదకొండు ఆవార్డులు రావడం జరిగిందన్నారు. గత 2సం॥లుగా పేదలకు ఉచిత భోజనం అందించడం, కంటి ఆపరేషన్లు, పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలకు గాను ప్రథమ అవార్డులు రావడం గొప్ప విషయమన్నారు. ప్రత్యేకంగా గుడివాడ లయన్స్ క్లబ్ లో సభ్యుల సహకరంతో ఈ ఏడాది గుడివాడకు ఇన్ని బహుమతులు రావడం గుడివాడకే గర్వకారణమన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అమ్మకు వందనం

మైలవరం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ప్రపంచ తల్లిపాల వారోత్సవా లలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని పుల్లూరు సెక్టార్ పుల్లూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో అమ్మకు వందనం కార్యక్రమా న్ని సెక్టార్ సూపర్వైజర్ ఎ.శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.చిన్నారుల చేత వారి తల్లులకు వందనం చేయించారు. చిన్నా రులు వారి తల్లులకు వివిధ పుష్పగుచ్చాలు,పూలతో వందనం చేశారు.తల్లులు ఆనంద భాష్పాలతో వారి పిల్లలను దీవించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జె.రజని,టి. శారద కుమారి,ఆర్. సుధ, ఎం వి ఎల్ రాజ్యం,టి. ఎలీశమ్మ,జి. కన్నమ్మ, వి. రాజేశ్వరి,నాగేంద్రం, బి. కృష్ణవేణి,టాటా ట్రస్ట్ కో ఆర్డినేటర్ వి. భూలక్ష్మి,అంగన్వాడీ ఆయా పి.భారతి పోషణ సఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

కెడిసిసి బ్యాంకు లీగల్ ఎడ్వయిజర్ గా రాయపూడి వేణుగోపాల్ రావు నియామకం

అవనిగడ్డ,ఆగష్టు 6 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్ కోడూరు శాఖ న్యాయ సలహాదారుగా ప్రముఖ న్యాయవాది , సామాజిక కార్యకర్త, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు నియామకమ య్యారు.ఈ మేరకు బ్యాంకు సిఇఒ నుండి నియామక ఉత్తర్వులు ఆయనకు అందాయి.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను ఆయన నివాసంలో కలిసి రాయపూడి కృతజ్ఞతలు తెలిపారు.న్యాయ సలహాదారుగా నిభందనల మేరకు తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని బ్యాంకుకు , రైతులకు ఉత్తమ సేవలందించి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ , మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, బ్యాంకు సిఇఒ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

వయనాడ్ వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

కనిగిరి,ఆగష్టు 6 (వార్తాప్రభ) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో మంగళవారం కేరళ రాష్ట్రంలోని వయానాడ్ వరద విపత్తుకు కొన్ని వందల కుటుంబాలు దుర్మరణం చెందారు. ఈ సందర్భంగా వయనాడ్ వరద బాధితులకు అండగా పామూరు మండలం సిపిఎం నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారులు తిరుగుతూ విరాళాలు సేకరించారు. సేకరించిన నగదును కేరళ ప్రభుత్వానికి అందజేస్తామని వారు తెలిపారు. సిపిఎం నాయకులు సయ్యద్ హనీఫ్, మాల్యాద్రి ,షేక్ అల్లా బగష్, షేక్ మహబూబ్ పీర, రహంతుల్లా, వెంకటేశ్వర్లు విరాళాల సేకరణలో పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్..... జిల్లా జడ్జి అరుణ సారిక!!!

మచిలీపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : మచిలీపట్నం మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 14న జరగబోయే లోక్ అదాలత్ లో తమ కేసులను పరిష్కరించుకోవాలని కృష్ణాజిల్లా జడ్జి అరుణ సారిక ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలతో పాటు నూజివీడు, కైకలూరు కోర్టు పరిధిలో ఈ జాతీయ లోక్ అదల నిర్వహించబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాజీ పడతగిన కేసులు క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల ప్రమాద క్లెములు, అన్ని రకముల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు. కనుక కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఆర్పీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు ఎన్నిక

ఇబ్రహీంపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : సీఆర్పీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు కాంప్లెక్స్ సీఆర్పీ డి.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. విజయవాడ జాక్ అండ్ జిల్ రైల్వే పాఠశాలలో రెండు రోజుల క్రితం జరిగిన ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీ సీఆర్పీడబ్ల్యూఏ) రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు వి.విష్ణువర్ధన రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి.నాగేశ్వరరావును ఎంఈవోలు సిహెచ్.పుష్పలత, పి.శ్యాంబాబు, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది అభినందించారు.

టిడ్కో ఇళ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం

● ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట,ఆగష్టు 6 (వార్తాప్రభ) : పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గల టిడ్కో గృహాలను మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సు బ్బారావు మరియు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు.గత వైసిపి ప్రభుత్వం లో పడకేసిన టిడ్కో ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సరిదిద్దీ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ 2018లో తెదేపా గవర్నమెంట్ లో ఈ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 3168 ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టినట్లు పేర్కొన్నారు. 300 స్క్వేర్ ఫీట్ సింగల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు 500 రూపాయలు చెల్లిస్తే మిగతాది స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 365,430 స్క్వేర్ ఫీట్ లబ్ధిదారులు సుమారు 1600 మంది ఉన్న లబ్ధిదారులు స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో పాటు మ్యాచింగ్ లోన్స్ కూడా తీసుకోవాలని ఇందులో 413 మందికి లోన్ మంజూరైనట్లు మిగతావాళ్లు కూడా తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారాయణ తో కలిసి టిడ్కో ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం గవర్నమెంట్లో మొదలుపెట్టిన టిడ్కో ల నిర్మాణం 75% పూర్తయినట్లు మిగతా 25 శాతానికి గత ప్రభుత్వంలో పనిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎద్దేవ చేశారు. త్వరలో లబ్ధిదారులు, బ్యాంక్ అధికారులు, టిడ్కో ఐ.కె.పి వారితో సమావేశం ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందజేస్తామని తాతయ్య తెలిపారు. గతంలో ఉన్న లబ్ధిదారులు లిస్టు, ఇప్పుడున్న లబ్ధిదారుల లిస్టు తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, టిడ్కోఎల్ అండ్ టి, మెప్మా మరియు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుపై సోదరులకు ఎందుకంత ఉలికిపాటు

● సామాజిక న్యాయం అంటే స్వార్థమేనా? ● రాకాసి ఆలోచన విడనాడాలి

● కోర్టు ధిక్కారం అవసరమా? ● వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్.

రెడ్డిగూడెం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై గౌరవ సుప్రీంకోర్టు వారు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే విధంగా కొంతమంది దళిత నాయకుల పేరుతో తప్పుడు స్టేట్మెంట్లు ఇవ్వడం చాలా సిగ్గుచేటు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ నాయకుడు, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ఏర్పడినప్పటి నుంచి రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలాలు అన్ని వర్గాలకు అందక, కొన్ని వర్గాలు మాత్రమే అనుభవిస్తూ, తరతరాలుగా ఆ కులాలు మాత్రమే, ఆ కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందటం, మిగిలిన కులాలు, కుటుంబాలు ఆర్థికంగా మరింత దిగజారి పోవడం చూస్తుంటే ఎంతో ఆవేదన కలుగుతుందని అన్నారు. ఈ రిజర్వేషన్ ఫలాలు అన్ని వర్గాలకు సమానంగా అందేందుకు ఎంతోమంది సామాజిక న్యాయ పోరాట యోధులు ముందుకు వచ్చి, న్యాయపోరాటం చేసి, విజయం సాధిస్తే తట్టుకోలేని కొంతమంది స్వార్థపరులు తప్పుడు స్టేట్మెంట్లు ఇవ్వడం సిగ్గుచేటువని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఫలాలు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కానీ ఎస్సీ సామాజిక వర్గంలో మాల మాదిగల మాత్రమే లేరని వారితోపాటు ఇంకా 57 ఉపకులాలు ఉన్నాయని, వారందరికీ కేవలం ఎస్సీ వర్గీకరణ ద్వారా మాత్రమే న్యాయం జరుగుతుందని అన్ని కమిషన్లు, అన్ని పార్టీలు, అన్ని ప్రభుత్వాలు, గ్రహించాయని అలాగే భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా గతంలో జరిగిన తప్పును గ్రహించి నూతనంగా తీర్పుని ఇవ్వటం ఎంతో హర్షించదగిన విషయమని ఆయన అన్నారు. కానీ నేడు కొన్ని రాజకీయ పార్టీల నిరుద్యోగులు, దళిత నాయకుల పేరుతో, ఎస్సీ నాయకుల పేరుతో తప్పుడు స్టేట్మెంట్లు ఇస్తూ సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతున్నారని ఆరోపించారు. గౌరవ సుప్రీంకోర్టు వారు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు విషయంలో రివ్యూ పిటిషన్ వేయాలని ఆలోచన చేసే స్వార్థ పరుల పిటిషన్ విచారణ అర్హత కూడా లేనిదిగా చూపి, అలాంటి పిటిషన్లను తోసిపుచ్చాలని ఆయన అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అధికారం రాష్ట్రాలకు అప్పగిస్తూ కేంద్రం లో ఉన్న ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సోదరులు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలని, ఎస్సీ వర్గీకరణ పై మరల తగాదాలు పడి,, సమాజంలో చులకన కాకుండా ఉండాలని ఆయన సూచించారు.

తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం

జగ్గయ్యపేట,ఆగష్టు 6 (వార్తాప్రభ) : చిల్లకల్లు ఐసీడిసి ప్రాజెక్టు అధికారిణి లక్ష్మి భార్గవి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ముర్రుపాలు విశిష్టత, తల్లి పాల ప్రాముఖ్యత ను , ఆరోగ్యం, ఆహారం గురించి అమ్మ వంట -ఆరోగ్యాల పంట అని జగ్గయ్య పేట వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ వివరించారు .గర్భణీలకు సీమంతాలు నిర్వహించడమైనది. మధ్యాన్నం భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం లో ఆడపిల్లల సంరక్షణ గురించి, గుడ్ టచ్ -బాడ్ టచ్ గురించి , హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి ఎల్ సి పి ఓ కిరణ్ వివరించారు. ఎండిఓ రమేష్ బాబు వనమహోత్సవం కార్యక్రమం లో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ నాగమణి మరియు అంగన్వాడీ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

బూడిద అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోండి

● ఎమ్మెల్యే కు కాలుష్య నియంత్రణ పోరాట సమితి వినతి పత్రం

ఇబ్రహీంపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న బూడిద అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలని మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యులు సోమవారం నాడు వినతి పత్రం సమర్పించారు. బూడిద నిల్వల వల్లన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బూడిద నిల్వ చేసిన పరిసర ప్రాంతాల్లో కనీసం ఇళ్లలో ప్రజలు నివాసం ఉండే పరిస్థితి లేదని వాపోయారు.వీటిపై ఎన్నిసార్లు వి టి పి ఎస్ అధికారులకు చెప్పిన స్పందించడం లేదని వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు చేయాలని కోరారు. స్పందించిన శాసనసభ్యులు స్థానిక ఎమ్మార్వో ఎం వెంకటేశ్వర్లుకు ఫోనులో బూడిద అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలుష్యం నియంత్రణ పోరాట సమితి సభ్యులు చెరుకుమల్లి సురేష్, కరిముల్లా, వెంకటరామిరెడ్డి, హైదర్, రఫీ,మాధురి, తదితరులు పాల్గొన్నారు.

పిటిఎల్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జగ్గయ్యపేట, ఆగష్టు 6 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కానూరు సన్ రేస్ ఐఐటి - జేఈఈ మరియు నీట్ అకాడమీ కార్యాలయంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల సమైక్య సర్వసభ్య సమావేశం జరిగినది.ఈ సమావేశంలో టీచర్స్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ లీడర్ మరియు ఏపీటిఎఫ్ సుబ్బారెడ్డి. పిటిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ దేవళ్ళ ప్రసన్న,పిటిఎల్ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కే బాబ్జి(కఫీ),పిటిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి వీరయ్య, మరియు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 లో జీవో 1 ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అధ్యాపకులకు ప్రభుత్వం నుండి ఎటువంటి గుర్తింపు లేదని వారు తెలియపరిచారు.ఆర్థికంగా సాంఘిక సామాజిక ఉద్యోగ భద్రతకు ఐక్యతగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ సమావేశంలో పిటిఎల్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా కరిసే మధు,వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్,వెంకట్,అరుణాచలం,జనరల్ సెక్రెటరీ వైవిఎస్ ప్రసాద్,సెక్రటరీ కే.లక్ష్మి, జి.శ్రీనివాసరెడ్డి,ట్రెజరర్ సునీత,ఎగ్జిక్యూటివ్ నెంబర్ రమణారెడ్డి, మరియు గౌరవ అధ్యక్షులు వీరాంజనేయులునీ ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు..

● ఘన నివాళులర్పించిన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

జవహర్ నగర్, ఆగష్టు 6 (వార్తాప్రభ) : తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జవహర్ నగర్ మునిసిపల్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి ఘన నివాళులు అర్పించిన జవహర్ నగర్ మే యర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్క అని తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని అని తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్, ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణ అభివృద్ధి కోసం మనమందరం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణు, లలిత యాదవ్, నవీన్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, శారద మనోధర్ రెడ్డి, లావణ్య సతీష్, ప్రేమల శ్రీనివాస్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుపై పీఠాధిపతులతో చర్చించాలి - అల్తాఫ్ రజా డిమాండ్

ఇబ్రహీంపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గంలో పెట్టేముందు ప్రధాని నరేంద్ర మోడీ సున్నిషియా దర్గాల పీఠాధిపతులతో చర్చించాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు కేవలం సున్నిషియా ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఆస్తులు మాత్రమేనని ఈ వాస్తవాన్ని బిల్లులో ప్రవేశపెట్టాలని కోరారు. సున్నిషియాకు సంబంధం లేని వ్యక్తులు వక్ఫ్ బోర్డులో అక్రమంగా సున్ని ముసుగు వేసుకొని ఉద్యోగాలలో, కమిటీలలో చొరబడి దర్గాలు, పీర్ల పంజాల ఆస్తులు అన్యాక్రాంతమయ్యేందుకు ప్రధాన కారణం కాబట్టి వారిని తొలగించే విధంగా చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. సున్ని మసీదుల్లో వేరే తగల సాంప్రదాయాలను బలవంతంగా అమలు చేయిస్తున్న వక్ఫ్ బోర్డు అధికారులను వెంటనే సస్పెండ్ చేసే విధంగా చట్ట సవరణ చేయాలని కోరారు. దేశంలో రైల్వే ఆస్తుల తర్వాత రెండో స్థానంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను కాపాడితే ముస్లింల సంక్షేమం, ఉపాధి, విద్య, పేదరిక నిర్మూలనకు ఎంతో దోహదపడుతుందన్నారు.

గన్నవరం సమస్యలు పరిష్కరించండి : సీఎం కి యార్లగడ్డ వినతి

గన్నవరం,ఆగష్టు 6 (వార్తాప్రభ) : గన్నవరం నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన యార్లగడ్డ నియోజకవర్గంలో సమస్యలను ఆయన వివరించారు. భారీ వర్షాలు వరదలతో ప్రాజెక్టులన్ని నిండినప్పటికీ గన్నవరం లో సాగునీటి కొరత తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కృష్ణా డెల్టా కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేసి రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరారు. బాపులపాడు మండలం అంపాపురం వద్ద పోలవరం కాలువ ఏలూరు కాలువ అనుసంధాన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. విమానాశ్రయ విస్తరణ భాదితుల సమస్యలు, రహదారుల పుననిర్మాణానికి, బ్రహ్మలింగయ్య చెరువు అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. ఇంకా పలు సమస్యలను సియం కు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరలు తగ్గించినందుకు ఈ సందర్భంగా యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు....

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 123/2022 In O.S. No. 70/2020

Between :-
ఉప్పలపు వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు ... డిక్రీ హోల్డర్
మరియు
1. గొడవర్తి రూపవతి
2. కుర్మా పావని
... జడ్జిమెంటు డెటార్స్

ఈ దిగువ షెడ్యూలు దాఖలా J.D.Rs తాలూకు స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట ది. 28-08-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.ల నుండి వేలం వేయబడును. కావున కావలసిన వారు వచ్చి వదరు వేలం తేదిన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై వదరు ఆస్థిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

కృష్ణా జిల్లా పెడన సబ్ రిజిస్ట్రారి వారి యిలాకా పెడన టౌన్, పెడన మున్సిపల్ ఏరియాలో గల హరిజనవాడలో డోర్ నెం. 5-7-5, RS No. 598/1Aకు చెందినటువంటి RCC బిల్డింగ్ మరియు 90.5 చ.గ.వ స్థలం.

2వ జడ్జిమెంటు డెటార్‌కు హక్కు కలిగి ఉండి, జడ్జిమెంటు డెటార్స్ 1 మరియు 2 యొక్క స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నటువంటి మరియు జడ్జిమెంటు డెటార్స్ 1 మరియు 2 కలిసి ది. 20-4-2016న వదరు ఆస్థిని పై నెంబరు డిక్రీహోల్డర్‌కు తనఖా పెట్టబడినది.

వదరు వేలం కావలసిన ఆస్థికు హద్దులు :-
తూర్పు : గొడవర్తి రాజమ్మ గారి స్థలం అ. 21.0 లు
దక్షిణం : ఈద పాండురంగారావు గారి స్థలము అ. 21.9 లు
పడమర : వడమట వెంకటేశ్వరరావు గారి స్థలము అ. 21.9 లు
ఉత్తరం : ఈద పాండురంగారావు గారి స్థలము మరియు నడక దారి అ.37.0 లు
యీ హద్దుల మధ్య 90.5 చ.గ. స్థలం మరియు ఆర్.సి.సి. బిల్డింగ్ ఉంది.

అమీనా కిమత్తు : Rs. 9,00,000/- D.H.R. కిమత్తు : Rs. 6,00,000/-
Total Market Value for House and Site as per Market Certificate Land Cost of Rs. 6,30,000/-, Structure Cost of Rs. 6,72,000/-. Total Rs. 13,02,000/-.

వేలం తేది : 28-08-2024

ఇట్లు
ఎమ్. మరేష్ బాబు
డిక్రీహోల్డర్ తరుపున అడ్వకేట్
మచిలీపట్నం.

06-08-2024.

In the Court of
The IInd Additional Senior Judge
At Vijayawada
I.P. No. 64/2023
Between :-
K. Venkata Ramana ... Petitioner
And
1. P. Ramesh
2. S. Subramanyam
3. K. Mohan Krishna .... Respondents
To
ప్రతివాది నెంబర్ - 3 :
కందుల మోహన్ కృష్ణ,
డోర్ నెం. 43-118-11, బ్లాక్ నెం. 115, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ అర్బన్, ఎన్టీఆర్ జిల్లా, ఏపి - 520 015.

పై నెంబరు దావాలోని రెస్పాండెంటు 3 వారికి వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీరు ది. 2-9-2024న ఉదయం గం. 10-30